

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మంగళవారం,28 అక్టోబర్ 2025


కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

8 పేజీలు


# జల ప్రళయంగా మొంథా తుఫాన్

## తీరం దాటేది కాకినాడా? అంబేత్కర్ కోనసీమ జిల్లానా?

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** బంగాళాఖాతంలోని తుఫాన్ మొంథా తీవ్ర తుఫాన్‌గా మారనున్నట్లు... నేటి ఉదయానికి జలప్రళయ తీవ్ర తుఫాన్‌గా మారనుందని హెచ్చరికలు జారీయైన నేపథ్యంలో యంత్రాంగం పూర్తిస్థాయిలో సంసిద్ధతతో సిద్ధంగా ఎదుర్కోనుంది.






వందల సంఖ్యలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రాణ, ఆస్థి నష్టం లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మంత్రులు నారాయణ, వాసంశెట్టి సుభాష్ లు తీవ్రంగా పనిచేసారు. సోమవారం గంటకు 15 నుంచి 18 కిలోమీటర్ల వేగంతో కదులుతున్న ఈ తుఫాన్ విశాఖపట్నం సిటీకి 700 కిలోమీటర్లు... కాకినాడకు 650 కిలోమీటర్లు... చెన్నై సిటీకి 600 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం అయ్యివుంది. తీరం వెంబడి వాతావరణం ప్రశాంతంగా ఉందని అశ్రద్ధగా ఉండొద్దని అధికారులను హెచ్చరిస్తున్నారు వాతావరణ శాఖ... వర్షాలు, వరదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసకోవాలనీ మంత్రులు అధికారులను ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో మంత్రి సుభాష్ స్వయంగా తిరిగి పరిశీలన చేశారు.

- సిఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్
- మంత్రి నారాయణ, కృష్ణతేజ జిల్లా అధికారులకు దిశానిర్దేశం
- మంత్రి వాసంశెట్టి సుభాష్ సుడిగాలి పర్యటన
- విద్యాసంస్థలకు శెలవులు - మత్స్యకారుల వేటపై నిషేదం
- పునరావాస కేంద్రాలు, ఇతర ఏర్పాట్లలో అధికారులు విజయం
- సమర్ధవంతంగా పనిచేస్తున్న కలెక్టర్ షాన్మోహన్, ఎస్పీ
- వణుకుతున్న అంబేత్కర్ కోనసీం జిల్లా వాసులు

**వణుకుతున్న అంబేత్కర్ కోనసీమ వాసులు..**మొంథా తుఫాన్‌పై ఉపగ్రహం ఇచ్చినసంకేతం మేరకు తుఫాన్ తనదిశను మార్చుకున్నట్లు సమాచారం. ఇప్పటివరకు తుఫాను హెచ్చరిక కేంద్ర అధికారులు చెబుతున్న ప్రకారం కాకినాడ-యానాం మధ్య కాకుండా నేటి అర్ధరాత్రి సుమారు 2 గంటల ప్రాంతంలో అంబేత్కర్ కోనసీమ జిల్లా శంకరగుప్తం – పడమటిపాలెం బీచ్‌ల మధ్య తీరం దాటవచ్చునని సూచనలు వస్తున్నాయి. తుఫాను తీరం దాటే సమయంలో కూడా 90 కిలోమీటర్ల వేగంతోనే గాలులు వీచే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# మొంథా తుఫాను నేపథ్యంలో సిఎం వీడియో కాన్ఫరెన్స్



– హాజరైన జిల్లా ఇంఛార్జి మంత్రి నారాయణ,జిల్లా కలెక్టర్ షాన్మోహన్, ప్రత్యేక అధికారి కృష్ణతేజ

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాను ప్రభావంపై సోమవారం అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు.. ఉన్నత స్థాయి అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్‌నుంచి జిల్లాఇన్చార్జి మంత్రి నారాయణ, ప్రత్యేక అధికారి కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ జీ.బిందు మాధవ్, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, కాకినాడ, అమలాపురం పార్లమెంటు సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, జీఎం.హరిష్ బాలయోగిలతో కలిసి హాజరయ్యారు. తుఫాను ప్రభావాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేసి, ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం అధికారులకు సూచించారు.

- తరువాయి 2లో..

# పటిష్ట రక్షణ చర్యలు చేపట్టాలి

– జిల్లా ఇన్చార్జి మంత్రి నారాయణ
– వివిధ అధికారులతో సమావేశం..సంసిద్ధతపై సమీక్ష





**కాకినాడ,మేజర్‌న్యూస్:** మొంథా తుఫాను కారణంగా జిల్లాలో ఒక్క ప్రాణ నష్టం కూడా జరగకుండా పటిష్ట రక్షణ చర్యలు చేపట్టి, అన్ని శాఖల సమన్వయంతో పంట,ఆస్తి నష్టాలను కనిష్ఠస్థాయికి నియంత్రించాలని జిల్లాఇన్చార్జి మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్ వివేకానందా హాలులో జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టనాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ మొంథా తుఫాను కాకినాడ సమీపంలో తీరం దాటనుందని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరిక నేపద్యంలో విపత్తు నియంత్రణకు జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలను, సంసిద్దతను సమీక్షించి సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయనతో బాటు జిల్లా తుఫాను ప్రత్యేకాధికారి,పంచాయతీ రాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి కృష్ణతేజ,రాజ్యసభ సభ్యులు సానా సతీష్, ఎంపీలు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, గంటి హరీష్‌మాధూర్,ఎమ్మెల్సీలుకర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు నిమ్మ కాయల చినరాజప్ప, వనమాడి కొండబాబు, డసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ పాల్గొన్నారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జి.బిందు మాధవ్ మొంథా తుఫాను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు చేపట్టిన

- తరువాయి 2లో..

# ప్రజల భద్రతే.. కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యం





- కోటిపల్లి రేవు పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి సుభాష్
- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు
- ప్రభుత్వం అండగా ఉంటుంది.. ధైర్యంగా ఉండాలంటూ ప్రజలకు సూచన
- యుద్ధ ప్రాతిపదికన ముందస్తు రక్షణ చర్యలు తీసుకున్నాం : మంత్రి సుభాష్

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో :** బంగాళా ఖాతంలో ఏర్పడిన 'మొంథా' తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం సందర్శించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కె.గంగవరం మండలం కోటిపల్లిలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ పునరావాస కేంద్రంను పరిశీలించారు. కోటిపల్లి పుష్కర ఘాట్లను, రేవును ఆనుకుని ఉన్న వీధులలో తిరిగి ప్రజలను అప్రమత్తం చేశారు.తుఫానుప్రభావంఎక్కువగాఉండే అవకాశాలు ఉండడంతో ప్రజలంతా ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు రక్షిత మంచినీరు, ఆహారం, పాలు, తగిన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తుఫాను సంబంధిత సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్‌కి తెలియజేసి సహాయం పొందాలని సూచించారు.పలువురు ప్రజలతో మాట్లాడి ధైర్యం చెప్పారు.కూటమి ప్రభుత్వం

- తరువాయి 2లో..

# వైద్యులపై మృతురాలి భర్త, బంధువులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు





– గిరిజన సంక్షేమశాఖ డైరెక్టర్‌కి ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఫిర్యాదు

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** మాతా శిశు మరణాలకు కారుకులైన వైద్యులపై మృతురాలి భర్త, బంధువులు రంపచోడవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. డాక్టర్లపై క్రిమినల్ కేసులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయ్యే వరకు ఉద్యమాన్ని ఆపమని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను సోమవారం తెలిపారు. వృతురాలు కోసు బాపనమ్మ కుటుంబ సభ్యులు బాపనమ్మ, ఆమెకు పుట్టిన బిడ్డ మరణానికి కారకులైన రంపచోడవరం ఏరియా ఆసుపత్రి డాక్టర్లపై కేసు నమోదు చేయాలని కోరుతూ రంపచోడవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాపనమ్మ భర్త రాజన్న దొర మాట్లాడుతూ రంపచోడవరం ఏరియా ఆసుపత్రి డాక్టర్లే నా భార్య బిడ్డ లు మృతికి కారకులని, వారిపై కేసు నమోదు చేసి చట్టపరంగా శిక్షించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన కోరారు. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఏజెన్సీ ప్రాంతంలో మాతా శిశు మారణాలు పెరిగిపోయాయని, రంపచోడవరం ఏరియా ఆసుపత్రిపై అధికారులు సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ఆసుపత్రి వైద్యులు సిబ్బంది రాజ్యాంగం మారిపోయిందని, ప్రసవం కోసం వచ్చిన గర్భిణీలకు సరైన సదుపాయాలు కల్పించకుండా రోజులు తరబడి హాస్పిటల్‌లోనే ఉంచుకొని, పరిస్థితి విషమించిన తర్వాత చేతులు దులుపుకుంటున్నారని, ప్రసవం కోసం వచ్చిన గర్భిణీలు శవాలుగా మారి ఇంటికి వెళ్తున్నారని, 2025 సంవత్సరంలో ఇప్పటివరకు ఎప్పుడు లేని విధంగా రికార్డు స్థాయిలో మాతా శిశు మరణాలు సంభవించాయని, దీనికి కారణం రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలోని వైద్యుల నిర్లక్ష్యం, చేతకానితనం వలనే వరుస ఘటనలు జరుగుతున్నాయని, ఇటీవల రంపచోడవరం మండలం నరసాపురం గ్రామానికి చెందిన బాపనమ్మ ప్రసవం కోసం పది రోజులు ముందుగానే రంపచోడవరం ఆస్పత్రిలో జాయిన్ అయినప్పటికీ వైద్యులు నిర్లక్ష్యం తప్పిదం వల్ల బాపనమ్మ ఆమెకు పుట్టిన బిడ్డ ఇరువురు మరణించడం జరిగిందన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిన వైద్యులపై క్రిమినల్ కేసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతూ విజయవాడలో గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ కి ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ మాతా శిశు మరణాలకు కారకులైన వైద్యులను చట్ట పరంగా శిక్షించే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదన్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, జిల్లా కలెక్టర్, మెడికల్ అండ్ హెల్త్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో వైద్యులు నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసీలకు సరైన వైద్యం అందక మృతి చెందుతుంటే రంపచోడవరం శాసనసభ్యురాలు తనకేమి పట్టనట్లు తిరగటం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకుల పీతా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రాయితీలు సద్వినియోగం చేసుకోవాలి



**– రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ శిరీషదేవి**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం రైతులకు, మహిళలకు అందించే రాయితీలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రంపచోడవరం ఎమ్మెల్యే,రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీషదేవి కోరారు. మారేడుమిల్లి మండల మహిళాసమాఖ్య కార్యాలయంలో సోమవారం బ్యాంకు లింకేజి రుణాలు చెక్కులు పంపిణీ కార్యక్రమం మండల మహిళాసమాఖ్య అధ్యక్షురాలు కానెం విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్య క్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే శిరీషదేవిమాట్లాడుతూ మహిళా సాధికారతకు శ్రీకారం చుట్టిందే తెలుగుదేశం పార్టీఅన్నారు. మహిళల అభివృద్ధికి మంచి అవకాశాలు కల్పించిన ఏకైక ప్రభుత్వం కూటమిప్రభుత్వం అన్నారు. బ్యాంకు ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టోలోని అన్ని హామీలుచిత్తశుద్ధితోఅమలు చేస్తుందని తెలిపారు. అనంతరం60 స్వయం సహాయక సంఘాల 360మంది సభ్యులకు బ్యాంకు లింకేజి (రుణమేళా)లో భాగంగా రూ. 2.59కోట్ల రూపాయలు చెక్కును అందజేశారు. అనంతరం మారేడుమిల్లి, వై. రామవరం మండలాల్లో గిరిజన రైతులకు ఆర్థికంగా అభివృద్ధి పరిచే ప్రత్యేక పథకంలో భాగంగా 887 మంది రైతులకు 53,220మొక్కలు ఆమె చేతులు మీదుగా పంపిణీ చేశారు. భవిష్యత్తులో ప్లాస్టిక్ వినియోగం తగ్గించేవిధంగా ఈవెదురు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పర్యావరణ ఎలాంటివిఘాతం లేని ఈవ్యవసాయ విధానంతో భవిష్యత్తులో చాలా లాభకరంగా ఉంటుంద న్నారు. ఇది ఒక ప్రత్యేక మైన వెదురుగా మన ఏజెన్సీ ప్రాంతం వెదురులాగ ముళ్ళు లేకుండా, ఉత్పత్తులకు అనుకూలమైన వెదురు లాగాఉంటుందన్నారు. దీనిని మరింత విస్తృతముగా సాగులోనికి తీసుకురావాలని కోరారు. గతంలో స్వర్గీయ ఎన్టీఆర్ మన ఏజెన్సీకి జీడీమామిడితోటలు తీసుకువస్తే ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా వెదురును వినియోగంలోకి తీసుకు రావటానికి ప్రత్యేక శ్రద్ధ చేపట్టి రైతులకు ఉపయోగ పడేలా దీనిని వినియోగం లోనికి తెస్తున్నట్లు తెలిపారు. దీనిని హుల్గా అని పిలిచేఈ వెదురును ఒకసారిపెంచితే మూడు సంవత్సరాలకు వినియోగంలోకి వస్తుందన్నారు. ప్రత్యేక పథకం జిల్లాలోని 4మండలాలకు కేటాయించగా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో దీని ఉత్పత్తికి చర్యలు చేపట్టేలా ప్రభుత్వం చూస్తుందన్నారు. అలాగే వీటి ఉత్పత్తి కొరకువస్తూ సామాగ్రి తయారీ కొరకు శిక్షణ ఉంటుందన్నారు. తద్వారా గిరిజన రైతులకు చాలా లాభదాయకంగా ఉంటుందన్నారు. అనంతరం నిర్వహించిన ప్రజా దర్బార్ లో వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆమె సమస్యలు పరిస్కారం చేశారు. కొన్ని సమస్యలు సంబంధిత శాఖల వారికి సిఫార్సు చేసి ఆయా సమస్యల పరిస్కార పురోభివృద్ధి త్వరగాతనకు తెలియజేయాలని సంభంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట రాష్ట్ర ఎస్టీ కమిషన్ డైరెక్టర్ గొర్లెసునీత, రాష్ట్ర నూర్ భాష కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభాన్,మండల పార్టీ అధ్యక్షులు గురుకు శేషు కుమార్, ఉపాధ్యక్షులు కర్రి సన్యాసి రెడ్డి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు మళ్ల దుర్గా ప్రసాద్, బీజేపీ మండలం పార్టీ అధ్యక్షులు రేవుల రామకృష్ణ రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ సభ్యులు పల్లాల రాజ్ కుమార్ రెడ్డి, సర్పంచ్ లు కొండా జాకబ్, సాధల రమాదేవి, వీరవల్లి జార్జ్, ఎంపీటీసీలు సువర్ణ రాజు, సాధల గున్నమ్మ, ఎంపీపీ సార్ల లలిత కుమారి, వైస్ ఎంపీపీ లక్కొండ రవికుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు అప్పాజీ, ఎస్.కె బషీర్, సొసైటీ డైరెక్టర్ ముర్ల రమణమ్మ, గొర్లె హరి భాస్కరరావు, తహసీల్దార్ బాలాజీ, ఎంపీడీవో రవికిషోర్, వెలుగు ఏపిఎం లు దుర్గా ప్రసాద్, వెలుగు పిడి మురళి, ఏపీ డి.ఎస్.దేగలయ్య, డిపిఎం లు కనకరాజు, భగవాన్ దాస్, హెచ్ఆర్ ఏపీఎం సత్య ప్రసాద్, మండల సమాఖ్య కార్యదర్శి తిరుపతమ్మ, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో మణికుమారి, యూనియన్ బ్యాంకు మేనేజర్ డి.హర్ష, జనసేన యువజన నాయకులు సత్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తా నాగేశ్వరరావు సేవలు మరువలేనివి

– ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన చిర్ల జగ్గిరెడ్డి



**రావులపాలెం,మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, రావులపాలెం మండలం ఊబలంక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మరియు మాజీ ఎంపీటీసీ మత్తా నాగేశ్వంరావు సోమవారం మృతిచెందిన వార్త అత్యంత దురదృష్టకరం అని, ఆయన సేవలు మరువలేనివని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. నాగేశ్వరరావు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తర్వాత ఆయన మాట్లాడుతూ ఆయన పార్టీకి అహర్నిశలు కృషి చేసిన సీనియర్ నాయకుడు అని, ఊబలంక గ్రామ అభివృద్ధికి ఆయన చేసిన కృషి విశేషం. ఆయన మరణం పార్టీకి తీరని లోటు, నాగేశ్వరరావు ఆత్మకుశాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించి ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

## పటిష్ట రక్షణ చర్యలు చేపట్టాలి

మొదటిపేజి తరువాయి

కార్యాచరణలను మంత్రికి వివరించారు. అలాగే మొంథా తుఫాను ఉధృతి 1996లో వచ్చిన తుఫాను స్థాయిలో ఉండే అవకాశం ఉన్నందున నాటి అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులు కోరారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి మంత్రి నారాయణ మాట్లాడుతూ తుఫాను పరిస్థితిపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షించి ఆదేశాలు జారీ చేస్తున్నారని, తుఫాను కారణంగా కాకినాడ జిల్లాలో ఒక్క ప్రాణానికి కూడా నష్టం కలుగకుండా అధికారులు పటిష్టమైన రక్షణ, సహాయ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే తుఫాను కారణంగా పంటలకు, ఆస్తులకు జరిగే నష్టాలను కనిష్ట సాయికి ఉండేలా నియంత్రించాలని కోరారు.

## ప్రజల భద్రతే.. కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యం

మొదటిపేజి తరువాయి

ముందస్తుగా అన్ని రక్షణ చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు, అన్ని విభాగాల అధికారులు కూడా తుఫాను సహాయ కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారన్నారు. వాతావరణం ప్రశాంతంగా ఉందని అశ్రద్ధ వద్దని, ప్రజల భద్రతే ముఖ్యమన్నారు. ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా కూటమి ప్రభుత్వం ముందస్తుగా అన్ని చర్యలు తీసుకుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులందరికీ సెలవులు రద్దు చేయడం జరిగిందన్నారు. గతంలో వచ్చిన హుద్ హుద్, తిథలి తుఫాన్ల అనుభవంతో ఎలాంటి నష్టం జరగకుండా యుద్ధ ప్రాతిపదికన తగురక్షణచర్యలు చేపట్టామన్నారు. మంత్రి సుభాష్ వెంట కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, స్థానిక కూటమి నాయకులు,కోటిపల్లిమత్యకారసొసైటిప్రెసిడెంట్ఓలేటి సుబ్రహ్మణ్యం, రెవెన్యూ,పోలీస్,ఇరిగేషన్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మొంథా తుఫాను నేపథ్యంలో సిఎం వీడియో కాన్ఫరెన్స్

మొదటిపేజి తరువాయి

తుఫానుకు ఎక్కువగా ప్రభావితం అయ్యే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలను సురక్షిత ప్రదేశాలకు, పునరవాస కేంద్రాలకు తరలించాలని సీఎంఅధికారులను ఆదేశించారు. గతలో సంభవించిన తుఫాను సంఘటనలను ఆధారంగా అధికారులు మరింత సమర్థవంతంగా పని చేయాలన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** అనారోగ్యం పాలై ఆర్థికంగా నష్టపోయిన వారికి ముఖ్యమంత్రి సహాయని ధి ఎంతో ఉపయోగ పడుతుందని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరి యాల శిరీషదేవి అన్నారు. రంపచోడవరంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన అందరికీ సహాయనిధి అందజేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గం వ్యాప్తంగా లక్షలాది రూపాయలు అందజేసి అనేకమంది జీవితాల్లో వెలుగులు నింపినట్లు తెలిపారు. అలాగే ప్రస్తుతం దాడి రమాదేవికి రూ. 27,000లు, గుండు వెంకటేష్‌కి రూ. 40,000లు, మర్రి సీతమ్మకి రూ. 1,50,000లు మొత్తం రూ. 2,17,000లు చెక్కులు ఎమ్మెల్యే చేతులు మీదుగా అందజేశారు.

# మొంథా తుపాను నేపథ్యంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

– జిల్లా ఉద్యాన అధికారి ఎన్.మల్లికార్జునరావు



**పెరవలి, మేజర్ న్యూస్ :** అధిక వర్షాలు మరియు మొంథా తుపాను నేపథ్యం లో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఉద్యాన అధికారి ఎన్. మల్లికార్జునరావు అన్నారు అక్టోబర్ 27వ తేదీ సోమవారంజిల్లా ఉద్యాన అధికారి ఎన్. మల్లికార్జునరావు కొవ్వూరు మండలం ఉద్యాన అధికారి సుధీర్ కుమార్, దేవరపల్లి ఉద్యాన అధికారి జి రమేష్ గ్రామ సహాయకులతో కలిసి తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కొవ్వూరు, దేవరపల్లి,నిడదవోలు మండలాలలో పర్యటించి పంటలను పర్యవేక్షించి రైతులకు మెళకువలు తెలిపారు. అరటి తోటల్లో నీటిని త్వరగా బయటకు పంపించాలి అన్నారు. అరటి చెట్లు పడిపోకుండా మొక్కలకు కర్రలు కట్టాలి. అలాగే తయారయినా గెలలను కొట్టి వెంటనే మార్కెట్‌కి తరలించి గాలివలన కలిగే నష్టాన్ని తగ్గించుకోవాలి. నేల ఆరిన తరువాత ఒక్కో మొక్కకు యూరియా 100గ్రా. ం పొటాష్ 80గ్రా. వేయాలి. ఆకుమచ్చ, దుంప కుళ్లు నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్/బోర్డో మిశ్రమం,ప్రొపికొనజోల్ లేదా మాంకోజెబ్ పిచికారీచేయాలి. బొప్పాయి తోటల్లో మొక్కల దగ్గర నీరు నిల్వ కాకుండా తొలగించాలి, అలాగే పక్వానికి వచ్చిన కాయలను కోసి మార్కెట్ కు తరలించుకోవాలి. కుళ్లిన కాయలను వెంటనే తొలగించాలి. మెటలాక్సిల్– లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్‌తో పాటు సూక్ష్మపోషక మిశ్రమం పిచికారీ చేయాలి.హెక్సాకోనజోల్ లేదా డైఫెన్కోనజోల్ స్టికర్ వాడి పండు కుళ్లు నివారించాలి.కూరగాయల పంటలు ముఖ్యంగా టమాట, వంకాయ, మిర్చి, కాలిఫ్లవర్, దోసకాయ, బీరకాయ, కరకాయ మరియు ఇతర కూరగాయలు ఎక్కువ నష్టపోతున్న రైతులు ఆర్థిక నష్టాన్ని తగ్గించుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి ఆ పొలాల్లో నీరు నిల్వ కాకుండా వెంటనే కాలువల ద్వారా బయటకు పంపాలి అలాగే మొక్కల వేర్ల చుట్టూ మట్టి ఎత్తి వేసి వేర్లు కుళ్లకుండా రక్షించుకోవాలి.వర్షాల తర్వాత పంటల్లో ఫంగస్ వ్యాధులు విస్తరిస్తాయని హెచ్చరించారు. వాటి నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా మెటాలాక్సిల్ వంటి ఫంగిసైడ్‌లను స్ప్రే చేయాలని సిఫారసు చేస్తున్నారు. అదేవిధంగా, తెల్ల దోమ, ఆకుపచ్చ దోమ వంటి కీటకాలపై పర్యవేక్షణ చేసి, తగిన సేంద్రియ లేదా రసాయన మందులు వాడాలి.టమాట, దోసకాయ,బీరకాయ వంటి పంటలకు మద్దతు కర్రలు లేదా తీగల ద్వారా ఇవ్వడం వల్ల మొక్కలు కూలిపోకుండా ఉంటాయ్ సూచిస్తున్నారు. అలాగే వర్షాకాలంలో రోజూ పంటను పరిశీలించి, వ్యాధులను ప్రారంభ దశలోనే నియంత్రించాలి.

వర్షాల కారణంగా నేలలోని పోషకాలు కొరత ఏర్పడే అవకాశం ఉంది. అందువల్ల రైతులు19:19:19 వంటి నీటిలో కరిగే ఎరువులను ఉపయోగించి పంటలకు పోషకాలు అందించాలి.భారీ వర్షాల సమయంలో పంటల రక్షణకు నీరు నిల్వలు తొలగించడం, వ్యాధులను ప్రారంభ దశలోనే నియంత్రించడం, పంటలకు మద్దతు ఇవ్వడం అత్యంత అవసరం. ఉద్యాన శాఖ సూచన రైతులు ఈ చర్యలను సమయానికి అమలు చేస్తే భారీ వర్షాల ప్రభావం మరియు మొంథా తుపాను నుండి కొంత మేర పంటల నష్టం తగ్గించి, దిగుబడి కాపాడుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఏలేరు వరద ఉధృతిని పరిశీలించిన ఎమ్మెల్యే రాజప్ప

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామంలో సోమవారం సాయంత్రం పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప ఏలేరు వరద ఉధృతిని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన తహశీల్దార్ వెంకటలక్ష్మీతో మాట్లాడుతూ వరద ఉధృతికి తీసుకోవలసిన చర్యలు, అలాగే మొంథా తుఫాన్ వస్తున్న నేపథ్యంలో తీసుకునే ముందస్తు చర్యలపై అడిగి తెలుసుకున్నారు. ప్రతీ గ్రామంలోను ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ప్రాణ, ఆస్థి నష్టం రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట ఎస్సై వి.మౌనిక, ఇరిగేషన్ ఏఇ నిమ్మకాయల శ్రీనివాస్ కుమార్, టిడిపి నాయకులు, రెవెన్యూ, ఇరిగేషన్ సిబ్బంది ఉన్నారు.



# మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలలో పాల్గొనడానికి హిందూ బంధువులు కదిలిరావలి



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం యువనాయకులు సత్య సనాతన గో సంరక్షణ పరిషత్ అధ్యక్షులు భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు, పాలచర్ల నాగేంద్ర చౌదరి మోందా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ బంధువులారా, మన కాకినాడ జిల్లాలో తుఫాను ప్రభావం పెరుగుతుందని, ఏలేరు కాలువ ఉద్రిక్తంగా ప్రవహిస్తుందని, కాలవ పరిసర ప్రాంతాలు ముంపుకి గురయ్యే అవకాశాలు ఉన్నాయని, ఈ పరిస్థితిలో తుఫాను ప్రభావం వల్ల ఎక్కడ అసౌకర్యం కలిగిన, మన హిందూ బంధువులందరూ వాలంటీర్లుగా స్వచ్ఛందంగా సేవ చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు, మానవసేవే మాధవసేవ అనుకుని, మానవత దృక్పథంతో ప్రతి ఒక్క హిందూ బంధువులు సేవలు అందించవలసిన అవసరం ఎంతో ఉందన్నారు, ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండండాలని, ముఖ్యంగా మన కాకినాడ జిల్లా ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్, భారతీయ ధర్మ పరిషత్, మిగతా మన హిందూ సంస్థలు అందరూ కూడా సేవలు అందించడానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరుతున్నాను అని నాగేంద్ర చౌదరి అన్నారు.

# పెద్దాపురం డివిజన్‌లో వర్షపాతం వివరాలు

**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం డివిజన్‌లోని 11 మండలాలలో సోమవారం ఉదయం 8.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నమోదైన వర్షపాతాల వివరాలు. కోటనందూరు మండలం 12.06 మి.మీ., తుని 8.8 మి.మీ., రౌతులపూడి 7.2 మి.మీ., శంఖవరం 9.8 మి.మీ., ఏలేశ్వరం 6.4 మి.మీ., జగ్గంపేట 8.2 మి.మీ., కిర్లంపూడి 6.4 మి.మీ., ప్రత్తిపాడు 7.2 మి.మీ., తొండంగి 15.8 మి.మీ., పెద్దాపురం 13.4 మి.మీ., గండేపల్లి 6.4 మి.మీ., వర్షపాతం నమోదైనట్లు ఆర్డీఓ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

# పాఠశాల విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమం




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** పోలీస్ స్మారక వారోత్సవాల సందర్భంగా మండలంలోని జడ్డంగి పోలీస్ స్టేషన్లో జెడ్పీ పాఠశాల విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమం స్థానిక సీఐ గౌరీశంకర్ ఆధ్వర్యంలో ఎస్ఐ చినబాబు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పోలీసు శాఖ నిర్వహణ విధానాలు, పోలీస్ స్టేషన్‌లో ఉండే పత్రాలు, ఆయుధాల గురించి వివరంగా తెలియజేయబడింది. అలాగే డయల్ 100 మరియు 112 సేవల గురించి, వాటి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించడంతో పాటు, మహిళలపై జరిగే నేరాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పోలీసు వ్యవస్థ పనితీరు పట్ల సమగ్రంగా అవగాహన చేసుకున్నారు.

# ఆంధ్రీకుటీరం సందర్శన స్ఫూర్తిదాయకం

– పద్మశ్రీ కొలకలూరి ఇనాక్



**కాజులూరు, మేజర్ న్యూస్ :** మూర్తి దేవి, సాహిత్య అకాడమీ పురస్కారాల గ్రహీత పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ ఆదివారం పల్లిపాలెం గ్రామం లోఉన్న రత్నప్రభా గ్రంథాలయం, ఆంధ్రీకుటీరం సందర్శించారు.ఆంధ్రీకుటీరం సందర్శన స్ఫూర్తి దాయకం అనీ కళాప్రపూర్ణ మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి ఆంధ్రిపత్రిక కార్యస్థానం, ఆంధ్రపురాణ అవతరణ వేదిక, ఆంధ్రీకుటీరం సందర్శించడం చాలా సంతోషంగా వుంది అని అన్నారు.గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు గురించ అడిగి తెలుసుకున్నారు.

పుస్తకపఠనం మీద ఉన్న ఆసక్తితో చాలా విలువైన పుస్తకాలతో ఈ గ్రామంలో రత్నప్రభా గ్రంథాలయం అందుబాటులోకి తేవడం లో మధునాపంతుల సత్యనారాయణ మూర్తి కృషి అభినందనీయం అన్నారు. ఇనాక్ వెంట డాక్టర్ కోయ కోటేశ్వరరావు ఉన్నారు.ఆంధ్రీకుటీరం సంచాలకుడు, రత్నప్రభా ఫౌండర్ ప్రెసిడెంట్ మధునాపంతుల సత్యనారాయణ మూర్తి ఇనాక్ మరియు కోయ కోటేశ్వరరావు ని సముచితంగా గౌరవించి, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యం.వి.చలపతి , గ్రంథాలయ ఉద్యోగి సరిత, పాఠశాల విద్యార్థులు ట్యూటర్ హరిత గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# మొంథా తుఫాను ముందస్తు జాగ్రత్తలు తీసుకున్న పెరవలి తహసిల్దార్ నిరంజన్



**పెరవలి, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ గురించి ప్రజలను అప్రమత్తం చేస్తూ అక్టోబర్ 27వ తేదీ సోమవారం పెరవలి మండల తాసిల్దార్ కే నిరంజన్ పెరవలి మండలం లోని మండల స్థాయిలో మరియు గ్రామ సచివాల యలలో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. దీనిలో భాగంగా కమాండ్ కంట్రోల్ రూమ్స్‌ను ఏర్పాటు చేసి 3 షిఫ్ట్‌లో (24 X7) సిబ్బందిని కేటాయించి నిర్వహించబ డుచున్నవి అన్నారు. మండలంలో గల గ్రామములలో ప్రజలుకు టాం–టాం ద్వారా మరియు మైక్ ద్వారా ప్రజలకు మొంథా తుఫాను గురించి అవగాహన చేయుట జరిగినది అన్నారు.గ్రామములలో గల దేవాలయములు, చర్చిలలో గల మైక్ ద్వారా ప్రజలుకు మొంథా తుఫాను విషయము పై అవగాహన చేయడమైనది. ప్రజలను ఏ విధమైన ప్రయాణాలు చేయరాదని తెలియపర్చడమైనది.మండలంలో గల గ్రామ పంచాయితీ వారిగా, మండల స్థాయి అధికారులకు ఒక్కొక్క గ్రామంనకు ఒక్కొక్క అధికారిని నియమించుట జరిగినది అన్నారు.మండలంలో 23 రిహాబిటేషన్ కేంద్రాలును గుర్తించడమైనది. మొంథా తుఫాను విషయములో విద్యుత్తు మౌళిక సదుపాయాల పునరుద్ధరణ వగైరాలు కొరకు: 30 స్థంబాలు మరియు 3 బంటాలును అందుబాటులో ఉంచడమైనది మొంథా తుఫాను విషయములో టెలికాం కంపెనీ లకు సంబందించి మండలం లో గల టెలికాం టవర్ల పునరుద్ధరణ కొరకు టెలికాం సిబ్బంది వారికి తగు చర్యలు తీసుకోనవలసినదిగా ముందస్తుగా తెలియపర్చ డమైనది.మండలంలో 7 జెసిబిలు మరియు 4 పవర్ సాస్, 7 ట్రాక్టర్లు అందుబాటులో ఉంచాము అన్నారు. పెరవలి మండలంలో గల పెరవలి, ఖండవల్లి గ్రామములను తహశీల్దార్, పెరవలి, మండల పరిషత్ అభి వృద్ధి అధికారి, పెరవలి మరియు సబ్ ఇనస్పెక్టర్ అఫ్ పోలీస్ పెరవలితో కలసి లోతట్టు ప్రాంతాలను సందర్శించుట జరిగినది. సదరు గ్రామములలో గల తాటాకుల ఇల్లు, మరియు పాడైన ఇండ్లలలో నివాసం ఉంట్తున్న వార్ని సురక్షత ప్రాంతాలకు పంపుట జరిగినది. గ్రామంలో గల క్షేత్ర స్థాయి ఉద్యోగులను వారికి కేటాయించిన గ్రామములను వదిలి వెళ్ళరాదని ఆదేశిం చడమైనది.గ్రామంలో గల ఏఎన్ఎంలకి గ్రామంలో గల రిహేబిటేషన్ కేంద్రాలలో ప్రజలకు అందుబాటులో ఉండాలనియు మరియు ఏహెచ్ఏఎస్ గ్రామంలో గల పాడి పశువుల భద్రత పై ప్రజలకు అవగాహన చేయవలసినదిగా తెలియజేయుట జరిగినది. పెరవలి మండలంలోని 28 గ్రామాలకు సంబంధించి 32 ఓహెచ్ ఎస్ఆర్ వాటర్ ట్యాంక్‌లు కలవు.. వీటిని పూర్తి స్థాయిలో ఎప్పటికప్పుడు పూర్తి స్థాయిలో నీటిని స్టోరేజ్ చేయుటకు తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగినది.పెరవలి మండలంలో కానూరు, కానూరు అగ్రహారం, పెరవలి, నడుపల్లి మరియు నడుపల్లికోట గ్రామాలను అత్యంత నీటి ఎద్దడి గ్రామాలుగా గుర్తించడం జరిగినది. తుఫాన్ సంభవించు సమయంలో నీటి సరఫరా ఆటంకం కలగ కుండా జనరేటర్స్ మరియు వాటర్ ట్యాంక్ లను ముందుగా ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల వద్ద ఏర్పాటు చేయడం జరిగినది.గృహాములు మరియు రోడ్ల పై పడిన చెట్లను వెంటనే తీయడానికి 7 జెసిబిలులు, 7 ట్రాక్టర్లు, 4 సాకర్టర్స్ నడుపల్లి , తీపర్రు,అజ్జరం, ఎన్.వి.పాలెం ,పెరవలి, ఖండవల్లి ,అన్నవరప్పాడు గ్రామాలకు కేటాయించాము అన్నారు.7 ట్రాక్టర్లు –నడుపల్లి, కానూరు, పెరవలి ,కాపవరం ,ముక్కా మల , కొత్తపల్లి , కానూరు , తీపర్రు , ముత్యాలవారి పాలెం గ్రామాలకు కేటాయించాం అన్నారు.అధిక వర్షాలు కారణంగా నీట మునిగిన పంట పొలాలను మరియు గృహముల యందు ఉన్న వర్షపునీరు మళ్లింపు చేయుటకు ప్రతి గ్రామంలోను ఉపాధి హామీ వేతనదారుల 15 మందిని గుర్తించడమైనది. అన్ని గ్రామాలల్లో ప్రాథమిక చికిత్స కేంద్రాల ఏర్పాట్లు అన్ని సచివాలయాల రిహాబిలిటేషన్ సెంటర్స్‌లో ఆరోగ్య సిబ్బందిచే ప్రాథమిక చికిత్స కేంద్రాలు, అన్ని రకముల ఔషధములతో ఏర్పాటు చేయటం జరిగినది.రాపిడ్ రెస్పాన్స్ టీములు ఏర్పాటు చేయడం జరిగింది.గర్భిణీ స్త్రీలను చిన్నపిల్లలను తగిన జాగ్రత్తలు తెలియజేయడం జరిగినది.104 సంచార చికిత్స వాహనంలో అవసరమైన మందులతో, సిబ్బంది అందుబాటులో ఉంచటం జరిగినది. 24 గంటలు వైద్య సేవ అందజేయడానికి మూడు షిఫ్టులుగా సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది.పాముకాటు, కుక్క కాటుకు అవసరమైన వ్యాక్సిన్ అన్ని కూడా అందుబాటులో ఉంచుకోవడం జరిగింది. ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్ ఇతర మందులు పాడవకుండా (జనరేటర్) పవర్ బ్యాక్అప్ కూడా ఉంచటం జరిగింది.డెలివరీ సిద్ధంగా ఉన్న గర్భిణీ స్త్రీలను, బెడ్ రీడన్ పేషెంట్స్ ని సురక్షిత ప్రాంతాలకు తరలించాము అన్నారు.పశువులకు సంబందించి తీసుకున్న జాగ్రతలు ప్రతి గ్రామానికి ఒక రాపిడ్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటు చెయ్యడం జరిగింది.ప్రతి టీమ్ కి హెల్త్ కిట్ తో పాటు వ్యాక్సిన్స్ ఇవ్వడం జరిగింది .కరెంటు స్తంభాల వద్ద , భారీ చెట్ల కింద ఉన్న పశువుల పాకలు ఖాళీ చెయ్యడం జరిగింది .అధిక వర్ష పాతాం వచ్చి ఎక్కడన్నా పశు గ్రాసం మునిగితే అందుకు గాను ముందుగానే పశువుల దాణా (50%) సబ్సిడీతో అందించేందుకు రెడీగా వుంది .పశువుల్లో అత్యవసర పరిస్థి లు ఎదుర్కునేందుకు అంబులెన్సును ఫ్యూయల్ నింపి 24 గంటలు అందుబాటులో ఉంచడంజరిగింది.అన్ని గ్రామాలలో భారీగా ఉన్న పబ్లిసిటీ బోర్డులను తొలగించడమైనది అని పెరవలి తాసిల్దార్ కే నిరంజన్ అన్నారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారిని కేయూఆర్ఎల్ పద్మజ, పెరవలి ఎస్సై ఎం వెంకటేశ్వర్ రావు, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ ప్రభావంపై ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ అత్యవసర సమావేశం



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ ప్రభావంతో ఏలేరు పరివాహ ప్రాంతాలలో తీసుకోవలసిన చర్యలు పై జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో పెద్దాపురం ఇరిగేషన్ కార్యాలయంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు అధ్యక్షతన జరిగిన అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఏలేరు వరదల కారణంగా ఏర్పాటు గట్లు పటిష్టపరి చేందుకు పనులకు సంబంధిత నీటి సంఘం వారి సమన్వయంతో చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా గండ్లు, గట్లు పట్టిష్టపరిచేందుకు ఇసుక, సంచులు తదితర సామాగ్రి రెవెన్యూ శాఖ వారి ద్వారా సరఫరా చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ వారిని కోరడం జరిగిందని అన్నారు. ఏలేరు ప్రాజెక్టు నుండి దిగువకు నీటిని విడుదల చేసినప్పుడు ఏలేరు ఇన్ఫ్లో పరిగణలోకి తీసుకుని తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడమైనది. ఎప్పటికప్పుడు సంబంధిత నీటి సంఘం ద్వారా రైతులను సమన్వయం చేసుకుని తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూషన్ కమిటీ ప్రెసిడెంట్లు సోము సత్యనారాయణ, గణపతిరాజు వెంకట సుబ్బరాజు, వేదుళ్ళ రాజశేఖర్, నీలం శ్రీనివాస్, ప్రాజెక్ట్ డి ఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పంటలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోండి

**– ఉద్యానవన శాఖ అధికారిని శ్రీవల్లి**

**గండేపల్లి, మేజర్ న్యూస్ :** మొంథా తుపాను కారణంగా గండేపల్లి మండలం యర్రంపాలెం గ్రామంలో జగ్గంపేట ఉద్యాన అధికారి శ్రీవల్లి మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు బి.జాన క్రిస్టోఫర్ మిర్చి మరియు ఇతర పంటల రైతులను సందర్శించి వారికి మొంథా తుఫాన్ పై అవగాహన మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం జరిగింది. మిరప పంటలను పరిశీలించి అధిక వర్షాల వలన లోతట్టు ప్రాంతాలలో నీరు నిలబడి మిరప పంట ముంపునకు గురయి నష్టం వాటిల్లుతుంది అధిక తేమ వలన వేర్ల ద్వారా మొక్కకు అవసరమైన పోషకాలను తీసుకోలేదు గనుక పొలంలో అధికంగా వున్న నీటిని వెంటనే బయటికి పంపించే ఏర్పాటు చేయాలి వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదలు చుట్టూ మట్టిని ఎగదోయాలి వడలిన మొక్కలకు లీటరు నీటికి 5 గ్ర మెగ్నీషియం సల్ఫేటు కలిపిన ద్రావణం పిచికారి చేయాలి మొక్కలు తేరుకున్న తరువాత స్థూలపోషకాల మిశ్రమాన్ని (5 గ్రా?/లీటరు నీటికి) మరియు సూక్ష్మపోషకాల మిశ్రమాన్ని



(2.5 గ్రా లీటరు నీటికి) ఒక దాని తరువాత ఒకటి వారం రోజుల వ్యవధిలో 2–3 సార్లు పిచికారి చేయాలి అని రైతులకు తెలియజేయడం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్‌లో పేదలకు ఉచిత అన్నదానం



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక కాకినాడ రోడ్ లో ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద సోమవారం ఉచిత అన్నదానం నిర్వహించారు.గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌కు ఈ వారం జగ్గంపేట గ్రామానికి చెందిన జుజ్జవరపు శ్రీనివాస్ చౌదరి బుజ్జి దంపతులు ఆర్థిక సహాయ ంతో పేదలకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేటమండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు ముఖ్యఅతిథిగా హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా టిడిపి యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి మాట్లాడుతూగత నాలుగున్నర సంవత్సరాలుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వారం అన్న క్యాంటీన్ శ్రీనివాస్ చౌదరి ఆర్థిక సాయంతో అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం నిర్వహించామని, తొందరలోనే జగ్గంపేటలో ప్రభుత్వఅన్న క్యాంటీన్ ఏర్పాటు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, టిడిపి యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి, పాండ్రంగి రాంబాబు, మండపాక అప్పన్న దొర, వేములకొండ జోగారావు, దేగల సత్తిబాబు, దాపర్తి సీతారామయ్య, నండ్ల చిరంజీవి, ఎండి కాజా, షేక్ వల్లి, పుర్రె వీరబాబు, అప్పాజీ, కే చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# అన్నవరప్పాడు వెంకన్నఆలయం వద్ద కల రావిచెట్టును పరిశీలించిన అధికారులు

**– సూర్య దినపత్రిక వార్తకు స్పందించిన రెవెన్యూ పోలీస్ అధికారులు**



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండలంలో పలుచోట్ల 50 సంవత్సరాల వయసు దాటిన భారీ వృక్షాలు ఉన్నాయని ఈ తుఫాను కారణంగా వాటి వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కావున వాటిని సజీవంగా రాజధాని క్యాపిటల్ రీజియన్ కు తరలించే విధంగా సిఆర్డిఏ అధికారులు స్పందించాలని సూర్య దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన పెరవలి తాసిల్దార్ కే నిరంజన్ ఇతర రెవిన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బందితో కలిసి అక్టోబర్ 27వ తేదీ సోమవారం అన్నవరప్పాడు వెంకన్న ఆలయం ముందు గల భారీ రావిచెట్టును పరిశీలించారు. ఈ భారీ రావిచెట్టు తుఫాను కారణంగా దెబ్బతింటే వెంకన్న ఆలయమునకు జాతీయ రహదారికి తీవ్ర నష్టము కలిగే పరిస్థితుల దృష్ట్యా పరిశీలన చేయడానికి వచ్చామని అన్నారు తదుపరి పెరవలి హేమాద్రి రైస్ మిల్లు వద్ద ఉన్న రావి చెట్టును కూడా పెరవలి వీఆర్వో సొంగరాజుతో కలిసి పరిశీలించారు.

ఈ సమాచారాన్ని తమ దృష్టికి తీసుకువచ్చిన పెరవలి మండలం వశిష్ట వినియోగదారుల సంఘం అధ్యక్షుడు సలాది ఉదయభాస్కరరావు కోరిక మేరకు పైఅధికారులకు ఈ విషయం తెలియపరుస్తామని పెరవలి తాసిల్దార్ కే నిరంజన్ మేజర్ న్యూస్‌కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నవరప్పాడు వెంకన్న ఆలయ కార్యనిర్వహణాధికారి మీసాల రాధాకృష్ణ మరియు ఆలయ సిబ్బంది పెరవలి మండల స్థాయి పోలీస్, రెవెన్యూ ,మండల పరిషత్ అధికారులు, శ్రీవారి భక్తులు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ కారణంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

–సైక్లోన్ ఎఫెక్ట్ ప్రాంతాల్లో పర్యటించిన డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ ఎఫెక్ట్ వల్ల రానున్న మూడు రోజులు అధికారుల అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ కలెక్టర్ మండల స్పెషల్ ఆఫీసర్ అంబేద్కర్ సూచించారు. ఈ సందర్భంగా తహసిల్దార్, ఎంపీడీవో, సైక్లోన్ ఎఫెక్ట్ ప్రాంత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. అనంతరంరాజవొమ్మంగి, దూసరపాము, వట్టిగడ్డ గ్రామాలలో పల్లపు ప్రాంతాలను పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తుఫాన్ మూడు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవేర్నెస్కల్పించామని డామేజెస్ బిల్డింగ్స్ ఐడెంటిఫికేషన్ చేసి అందులో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలైన అంగన్వాడి, స్కూల్ బిల్డింగ్స్ కు తరలించాలని అధికార్లను ఆదేశించామన్నారు. రాజవొమ్మంగి బీసీ కాలేజ్ హాస్టల్ శిధిలాస్థితిలో ఉండడంతో అందులో ఉంటున్న 24 మంది కాలేజీ విద్యార్థులను స్థానిక తాళ్లపాలెం హాస్టల్ భవనంకు తరలించడం జరిగిందన్నారు. అలానే మండలంలో ఏడు కలవర్టులు ఉండగా వాగుల ఉధృతికి ప్రజలు దిగకుండా పోలీస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు అన్నారు. అలానే దూసరపాము అంగన్వాడి బిల్డింగు, వట్టిగడ్డ లోతట్టు ప్రాంతాలు పర్యటించి అక్కడ నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ కు అలర్ట్ గా ఉండాలని అలానే సెల్ సిగ్నల్స్ అందుబాటులో ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు. అగ్రికల్చర్, హార్టికల్చర్ డ్యామేజెస్ గుర్తించాలని, ఇరిగేషన్ ట్యాంకులు డామేజ్ కాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు. రహదారుల చెట్లు పడిపోతే జెసిబి లు, పవర్ కటింగ్ మిషన్లు సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. ప్రజల అత్యవసరమైతే తప్ప ఇళ్లలోంచి బయటకు రావద్దని డిప్యూటీ కలెక్టర్ సూచించారు.

తుఫానుకు రెవెన్యూ అధికారులు అప్రమత్తమయ్యారు. తాసిల్దార్ సత్యనారాయణ ఆదేశాల మేరకు దూసరపాము, జడ్డంగి తదితర గ్రామాల్లో సైక్లోన్ ఎఫెక్ట్ ప్రాంతాల్లో పర్యటించి టాటా కిళ్లు, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో నివసిస్తున్న ప్రజలను బంధువుల ఇళ్లకు గాని అధికారులు సూచించిన సైక్లోన్ సేఫ్టీ భవనాలు కానీ రావాలని సూచించారు. తాసిల్దార్ అల్లు సత్యనారాయణ, ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు, ఎంఈఓ సత్యనారాయణ దొర, సూరయ్య రెడ్డి, సిఆర్పి శ్రీను, సచివాలయ సిబ్బందితదితరులు వున్నారు.

## తుఫాన్ సంబంధిత హెచ్చరికలు - జిల్లాలో ఉద్యాన పంటల రక్షణకు ప్రత్యేక సూచనలు

– డి హెచ్ వో ఎన్. మల్లిఖార్జున రావు

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రైతులు తుఫాన్ సంబంధిత హెచ్చరికలు, సూచనలను ఉద్యాన శాఖ అధికారుల ద్వారా సకాలంలో తెలుసుకొని, పంటలను కాపాడుకునేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎన్. మల్లికార్జునరావు సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఉద్యానశాఖ డైరెక్టర్, గుంటూరు మరియు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి వారి ఆదేశాల మేరకు, తూర్పు గోదావరి జిల్లాలో ఉద్యాన శాఖ అధికారులు మొంథా తుఫాను ప్రభావంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. జిల్లాలో సుమారు 1,62,000 ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగులో ఉండగా, తుఫాను కారణంగా బలమైన ఈదురుగాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంటలను రక్షించుకోవాలని రైతులకు సూచించారు. అరటి, బొప్పాయి, కూరగాయలు, పూల పంటల రైతులు ముందస్తుగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని, తోటలలో నిల్వ నీటిని వెంటనే బయటకు పంపించి, చెట్లకు ఊతం ఇవ్వాలని సూచించారు. వర్షం ఆగిన వెంటనే యూరియా, పొటాషియం వంటి ఎరువులను వేయడం, సస్యరక్షణ మందులు పిచికారి చేయడం, గాలి ప్రసరణకు తగిన ఏర్పాట్లు చేయడం ద్వారా నష్టాలను తగ్గించవచ్చని తెలిపారు. రైతులకు వాట్సాప్ గ్రూపుల



ద్వారా హెచ్చరికలు, సూచనలు పంపించడమే కాకుండా, మండల మరియు గ్రామ స్థాయిలో సహాయక వ్యవస్థలు ఏర్పాటు చేశామని జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎన్. మల్లికార్జునరావు తెలిపారు. తుఫాను తీవ్రతపై ప్రభుత్వం ఇచ్చే తాజా సూచనలను గమనించి, పంటలను రక్షించుకునే చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన సూచించారు.

# ఎర్రకాలువ ప్రవాహం సాధారణ స్థితిలోనే ఉంది

– ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
– తూర్పుగోదావరి జిల్లా సహాయ చర్యల ప్రత్యేక అధికారి కె.కన్నబాబు



**నిడదవోలు, మేజర్ న్యూస్ :** ఎర్రకాలువ ప్రవాహం ప్రస్తుతం పూర్తిగా నియంత్రణలో ఉందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తూర్పు గోదావరి జిల్లా సహాయ చర్యల ప్రత్యేక అధికారి, ఏపీ సీఆర్డీఏ కమిషనర్ కె. కన్నబాబు తెలిపారు.

మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో సోమవారం నిడదవోలులో ఆయన పర్యటించి, తుఫాన్ ప్రభావిత ప్రాంతాల పరిస్థితులను స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సమీక్షించారు. రాష్ట్ర పర్యటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, జిల్లా మంత్రి కందుల దుర్గేష్ సూచనలతో, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరితో సమన్వయం చేసుకుంటూ లోతట్టు మరియు ఎర్రకాలువ పరిసర ప్రాంతాల్లో పర్యటనలు నిర్వహించామన్నారు. ఎర్రకాలువ ఉధృతంగా ప్రవహిస్తుందన్న వార్తల నేపథ్యంలో ప్రజల్లో ఆందోళన నెలకొనగా, ప్రస్తుతం కేవలం 2000 క్యూసెక్కుల నీరు మాత్రమే ప్రవహిస్తోందని, ఇది ప్రమాదకర స్థాయిలో కాదని ఆయన స్పష్టం చేశారు. తుఫాన్ ప్రభావం ఆధారంగా ప్రవాహం కొంత పెరిగే అవకాశం ఉన్నప్పటికీ, పరిస్థితి పర్యవేక్షణలో ఉందన్నారు. ఎర్రకాలువ ఉప్పొంగే పరిస్థితి లేదని, నిడదవోలు పట్టణం సురక్షితమని వివరించారు. తుఫాన్ సమయంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖాధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, లోతట్టు ప్రాంతాల్లో తగిన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. తుఫాన్ ప్రభావం తగ్గి సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు సహాయక చర్యలను పర్యవేక్షిస్తానని కె. కన్నబాబు తెలిపారు. జిల్లాలో మొంథా తుఫాన్ ప్రభావం దృష్ట్యా అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తున్నామని, పంటల రక్షణ, విద్యుత్ సరఫరా, రహదారుల పునరుద్ధరణ, తాగునీటి సదుపాయాలు వంటి అంశాలపై యంత్రాంగం 24 గంటలు పనిచేస్తోందని కె. కన్నబాబు తెలిపారు. ఏ సమస్య ఉన్నా వెంటనే స్థానిక అధికారులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ప్రజల సహకారంతోనే తుఫాన్ ప్రభావాన్ని తగ్గించి సాధారణ స్థితిని త్వరగా నెలకొల్పగలమన్నారు. ఈ సమావేశంలో ఆర్డిఓ రాణి సుస్మిత, మునిసిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, మునిసిపల్ కమిషనర్ కృష్ణ వేణి, తహసిల్దార్ నాగరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వాడపల్లికి పాదయాత్రగా వచ్చిన 250 మంది భక్తులు

– తుపాను కారణంగా భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు
– డిప్యూటీ కమిషనర్ చక్రధర్ రావు




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారిని సోమవారం పశ్చిమ గోదావరి జిల్లా నవుడూరు దగ్గర నెలమూరు, చుట్టుపక్కల గ్రామాల నుంచి 250 మంది భక్తులు పాదయాత్రగా వచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు మహా పాదయాత్రగా బయల్దేరి సోమవారం ఉదయం 12 గంటలకు వాడపల్లి చేరుకున్నారు వారందరూ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుపాను కారణంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు అలాగే సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## వెంకన్న నిత్య అన్నదాన పథకానికి రూ.3 లక్షలు విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్య అన్నదాన పథకానికి రావులపాలెం మండలం, ఉబలంకకు చెందిన భవాని హాస్పటల్స్ మేడపాటి రామలింగేశ్వర భీమారెడ్డి, భవాని దంపతులు, కుటుంబ సభ్యులు రూ. 3 లక్షలు విరాళంగా అందించారు.

వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి చరిత్ర గురించి వివరించారు. దాతలకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సూపరెంటెంట్ రాంబాబు స్వామివారి చిత్ర పటాన్ని అందించారు.

## స్టేట్ యోగ విన్నర్స్‌కు ఘన సత్కారం



కాకినాడ,మేజర్న్యూస్ : ఆంధ్రప్రదేశ్ యోగ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో ఈ నెల 25, 26 తేదీలలో జరిగిన రాష్ట్ర స్థాయి యోగ ఛాంపియన్ షిప్ పోటీలలో రాక్ యోగ అండ్ డాన్స్ అకాడమీకి చెందిన యోగ క్రీడాకారులు మేడిశెట్టి మహిమ 30-40 ఏజ్ కేటగిరీలో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానాన్ని, మరియు ఎల్. సుచిస్మిత 40-50 ఏజ్ క్యాటగిరిలో రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.

ఈ మేరకు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మి ప్రసన్న, ప్రముఖ యోగ గురువు చిట్టూరి చిట్టిబాబు, ఎబిఆర్ఎస్ఎం స్టేట్ సెక్రటరీ పి.కృష్ణమ నాయుడులు రాష్ట్రస్థాయి యోగ క్రీడ విజేతలు మహిమ, సుచి స్మితలను, యోగాసన కోచ్ డి.ఎస్.ప్రసాద్ లను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ యోగా క్రీడాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యతనిస్తున్నాయని, ప్రభుత్వం వైపు నుండి యోగా క్రీడాకారులకు ప్రోత్సాహకాలు వచ్చేలా కృషి చేస్తానన్నారు.

# సముద్ర తీరాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి





**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో ఏ ఒక్క ప్రాణ నష్టము జరగరాదని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జిల్లా తుపాను ప్రత్యేక అధికారి, పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణ తేజ, కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్‌తో కలిసి యూ.కొత్తపల్లి మండలంలో పర్యటించారు. మండలంలోనిసముద్ర తీరాన్ని పరిశీలి ంచారు. యూ.కొత్తపల్లిలోని లోతట్టు పల్లపు ప్రాంతాలను పరిశీలించి అక్కడ ఉన్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాను సమయంలో లోతట్టు ప్రాంతాలే కాకుండా అన్నిచోట్ల భారీ వర్షాలు కురిసి ఈదురు గాలులతో బీభత్సం సృష్టిస్తాయన్నారు. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఏ ఒక్క ప్రాణ నష్టము జరగకుండా అధికారులందరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అధికారులు కలిసికట్టుగా సమన్వయంతో పని చేయాలన్నారు. అధికారులు సిబ్బంది అందరూ కూడా వారి వారి ప్రధాన కార్య స్థానాల్లో అందుబాటులో ఉండాలన్నారు.తదనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మొంథా తుఫాను వలన జిల్లాలో ఈనెల 27, 28, 29 తేదీలలో భారీ వర్షాలు కురుస్తాయన్నారు. ఈ నెల 28వ తేదీన తుఫాను తీరం దాటే సమయంలో బలమైన ఈదురు గాలులు వీచడంతో పాటు బీభత్సమైన వర్షము కురుస్తుందన్నారు. జిల్లా యంత్రాంగం మొత్తం గ్రామ, మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అందరినీ అప్రమత్తం చేశామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 269 పునరావాస కేంద్రాలను గుర్తించి సిద్ధం చేశామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎవరికి ప్రాణం నష్టం జరగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేశామన్నారు. పునరావాస కేంద్రాలలో మంచినీరు ఆహారంతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం, ఎస్‌డిఅర్‌ఎఫ్ ఇప్పటికే జిల్లాలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సముద్ర తీరని పరిశీలించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ కారణంగా ఉప్పాడ గ్రామంలోని సముద్రపు పరిసర ప్రాంతంలో ఉన్న ప్రజలకు కావలసిన అన్ని రకాల సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారులచే అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగింది. అదేవిధంగా కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ సముద్ర తీరం పర్యటించి కావలసిన సదుపాయాలను ఆయన దగ్గరుండి చూసుకున్నారు. అదేవిధంగా గజఅతగాళ్లతో ఆయన మాట్లాడారు. అనంతరం మత్స్యకారులకు, చుట్టుపక్కన గ్రామాల ప్రజలకు కావలసిన అన్ని రకాల సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆయన తెలిపారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే పెండం దొరబాబు, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబులు, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రంగా కానూరు హై స్కూల్



**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు జిల్లా పరిషత్ హై స్కూల్ ను తుఫాన్ పునరావాస కేంద్రంగా తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ప్రకటించినందున అక్టోబర్ 27వ తేదీ సోమవారం అన్ని శాఖల సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ హేమరాజు మాట్లాడుతూ ఇకనుండి 24 గంటలు తాము అందుబాటులో ఉంటామని తెలియజేశారు. ఈ విషయంపై కానూరు సర్పంచ్ భావన మధు పూర్ణ చందు కు స్థానిక పంచాయతీ సిబ్బందికి, కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్టాఫ్ కి ఇక్కడ ఏర్పాట్ల గురించి హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు విజయకుమార్ వివరిస్తూ 24 గంటలు స్కూల్ సిబంది పునరావాస కేంద్రంలో అందుబాటులోఉంటామని కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది రెవెన్యూ సిబ్బంది మరియు కానూరు హై స్కూల్ ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటానని తెలియజేశారు.

# తుఫాన్ నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తం

- ప్రాణ,ఆస్తి నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు
- ఎమ్మెల్యే వనమాడి,కమిషనర్ సుధాకర్



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాన్ ప్రభావం వలన ప్రజలకు ఎటువంటి ప్రాణ, హస్తి నష్టం సంభవించకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, నగరపాలక సంస్థ కమిషనర్ కెటీ సుధాకర్ పేర్కొన్నారు.. సోమవారం సాయంత్రం సంజయ్ నగర్ లోని స్వప్న దినకర్ పుండ్రకర్ కాలనీలో సిటీ ఎమ్మెల్యే వనమడి కొండబాబు, నగరపాలక సంస్థ కమిషనర్ కేటీ సుధాకర్ పర్యటించి అక్కడ ఉన్న 200 మంది ప్రజలను పునరావాస కేంద్రానికి తరలి వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. దుమ్ములపేట ప్రాంతంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి వారందరినీ తరలించారు. సందర్భంగా సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబునగరపాలక సంస్థ కమిషనర్ సుధాకర్ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పలు చర్యలు చేపడం జరిగిందన్నారు. నగరంలో ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి షాన్మోహన్ సగీలి మేరకు తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నగరంలో హోర్డింగులు, ఫ్లెక్సీలను ఇప్పటికే తొలగించడం జరిగిందన్నారు. శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవరిని నివసించకుండా పునరావస కేంద్రాలకు తరలించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. డ్రైనేజీ, ప్రధాన కాలువలు పొంగకుండా కాలువలలోని వ్యర్థాలను తొలగించేందుకు జెసిబిలు, బాబ్ కర్ట్‌లు, సిబ్బందిని బృందాలుగా నియమించి సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. తుఫాన్ ప్రభావం తగేంతవరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని ప్రజలను కోరారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కే.శ్రీనివాసరావు, అర్బన్ తాసిల్దార్ జితేంద్ర, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తుఫాను ప్రభావం పై జాగ్రత్తలు వహించండి

– సర్పంచ్ వీరబాబు, కార్యదర్శి షేక్ షకీలా





**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ముంచుకొస్తున్న తుఫానును దృష్టిలో ఉంచుకొని ప్రజలంతా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తాళ్లూరు గ్రామపంచాయతీ సర్పంచ్ శీలమంతుల వీరబాబు మరియు గ్రామ కార్యదర్శి షేక్ షకీలా ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలోకి తిరిగి ప్రజలకు అవగాహన మరియు ధైర్యాన్ని కల్పించారు. ముందుగా గ్రామపంచాయతీ కార్యాల యంలో గ్రామ అధికారులుతో సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామస్థాయి అధికారులంతా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.అనంతరం గ్రామంలో సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించి వారికి ధైర్యాన్ని అవగాహనను కల్పి ంచారు. తాటాకు గృహాలు. పాడుబడిన బంగ్లాలు వంటివి గుర్తించి అందులో నివసించే వ్యక్తులను పలకరించి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లవలసిందిగా సూచించారు. అందుకుగాను గ్రామాల్లోని పాఠశాలలు, కమ్యూనిటీ సెంటర్లు, వంటివి ఏర్పాటు చేయడం జరిగిందని తప్పనిసరిగా వాటిలో తుఫాను పోయేవరకు నివాసం ఉండాలని అన్నారు. అలాగే ముందస్తు జాగ్రత్తగా నిత్యవసర సరుకులు తోపాటు, త్రాగునీరు, చంటి పిల్లలకు పాలు, విద్యుత్ పోయినప్పుడు ఉపయోగించేందుకు కొవ్వొత్తులు మందులు వంటివి ముందుగా తీసుకుని ఇంట్లోనే ఉంచుకోవాలన్నారు. అలాగే ఒకరికొకరు సహాయం చేసుకుని తుఫాన్ దాటికి అందకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని సమస్య ఎక్కడైనా వస్తే తమకు సమాసారం ఇవ్వాలని సర్పంచ్, కార్యదర్శులు కోరారు . ఈ కార్యక్రమంలో వీఆర్వో ముక్తా వల్లి , అంగన్వాడీ కార్యకర్తలు వై, వెంకటలక్ష్మి, పి, చిన్నారి అంగన్వాడి ఆయాలు కర్రీ సత్యవతి, చెల్లూరు రాజేశ్వరి వివిధ శాఖల గ్రామ అధికారులు ఉన్నారు.

## పేకాట శిబిరాలపై పోలీసులు దాడి



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రెండు పేకాట శిబిరాలపై పోలీసులు దాడిచేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు దాడి చేసి 10మందిని అదుపులోకి తీసుకుని 23 వేలు నగదును, అలాగే కొమరాజు లంక రోడ్‌లోని బెండిరేవు పుంత వద్ద మరో శిబిరంపై దాడి చేసి మరో 8 మందిని అదుపులోకి తీసుకుని రెండు వేలు నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ యం.శేఖరబాబు తెలిపారు.

## ముందు జాగ్రత్త చర్యగా వాటర్ ట్యాంకు వద్ద జనరేటర్ ఏర్పాటు



**పెరవలి, మేజర్ న్యూస్ :** నడిపల్లి గ్రామ సచివాలయం నందు మొంద తుఫాను కారణంగా కరెంటు సప్లై ఆగిపోతే ప్రత్యామ్నాయంగా వాటర్ ట్యాంక్ బోరు వద్ద గ్రామ ప్రజలకు త్రాగు నీటి అవసరాల కొరకు అక్టోబర్ 27వ తేదీ సోమవారం ప్రత్యేక జనరేటర్ ఏర్పాటు చేయబడినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీర సత్యవేణి రాజు, సెక్రెటరీ ఎం రవిరాజు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని శాఖల సమన్వయంతో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అమలు

**- 24×7 పని చేసే విధముగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు**
**- ప్రాణ నష్టం జరగకుండా పటిష్ఠ చర్యలు**
**- మీడియా సమావేశంలో మంత్రి నారాయణ**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** అన్ని శాఖల సమన్వయంతో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నామని జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి సమీక్షలో చర్చించిన అంశాలను, మొంథా తుఫానును సమర్ధవంతంగా ఎదుర్కొనే ందుకు జిల్లాలో చేపట్టిన చర్యలను వివరించారు. వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన "మొంథా తుఫాను" వేగంగా కాకినాడ తీరం సమీపములో ఈ నెల 28వ సాయంత్రం నుండి 29వ తేదీ తెల్లవారు లోపు తీరాన్ని దాటే అవకాశం ఉన్న దృష్ట్యా సందర్భముగా కాకినాడ జిల్లాలో తుపాను నష్టాల నివారణకు ప్రభుత్వము ఈ తుఫాను వలన ఎటువంటి ప్రాణనష్టం లేకుండా, పంట, ఆస్తి నష్టాలను కనిష్ట స్థాయికి నియంత్రించేందుకు ప్రభుత్వం తరపున అన్ని జాగ్రత్తలు, చర్యలు తీసుకున్నాం. అన్ని శాఖల సమన్వయంతో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి పటిష్టంగా అమలు చేస్తున్నాం అన్నారు. జిల్లా కేంద్రంలోను, అన్ని మండలములలోను 24×7 పని చేసే విధముగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయుట జరిగినదని, ముఖ్యముగా తీర ప్రాంత మండలములైన టువంటి ఉప్పాడ కొత్తపల్లి, తాళ్లరేవు, తొండంగి, కాకినాడ రూరల్ & అర్బన్ మరియు సరిహద్దు మండలములలో మండల/గ్రామ సిబ్బందిని తుఫాను రక్షణ చర్యలు తీసుకొను విధముగా అప్రమత్తంగా ఉంచడం జరిగినదన్నారు. జిల్లాలో మొత్తం 269 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ఇన్చార్జులను నియమించాం. 7 రోజులకు సరిపడా నిత్యావసరాలు, వైద్య శిబిరాలు, మందుల నిల్వలు ఏర్పాటు చేసామన్నారు. 50 మందితో ఎస్డిఆర్ఎఫ్ బృందాలు, 30 మందితో ఎన్డిఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో సంసిద్ధంగా ఉంచాం. ముంపు ప్రాంతములకు గురయ్యే ప్రజలను సురక్షిత ప్రాంతములలో చేరవేసేందుకు 40 బోట్లను, 100 మంది సిబ్బందిని, 140 గజ ఈతగాళ్లను అత్యవసర అవసరాల కోసము అందుబాటులో ఉంచామన్నారు. అన్ని పాఠశాలలకు ఈ నెల 27 నుండి 29వ తేదీ వరకు సెలవులు ప్రకటించాం. 101 వసతి గృహాలు మరియు గురుకుల విద్యాలయములో ఉన్న 14,499 విద్యార్థులను వారి వారి సొంత ఇళ్ళకు తరలించడం జరిగినదన్నారు. భారీ వర్షాలకు, గాలులకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగకుండా భద్రతా చర్యలు తీసుకోడం జరుగుతున్నదన్నారు. శిక్షణ పొందిన 300 మంది ఫైర్ సిబ్బంది, 35 మంది అధికారులను అత్యవసర సేవల కొరకు సిద్దంగా ఉంచాం అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తుఫానుకు సంబంధించి ప్రభుత్వ సంస్థలు, వాతావరణ శాఖ, విపత్తుల నియంత్రణ శాఖ, జిల్లా యంత్రాంగం తెలియజేసే సమాచారాన్నే విశ్వసించాలని ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. అవాస్తవాలను, ఊహాగానాలను ప్రచారం చేసి ప్రజలను అయోమయానికి, భయాందోళనలకు గురి చేయవద్దని సోషల్ మీడియాకు సూచించారు.

# కంట్రోల్ రూమ్ సిబ్బంది బాధ్యతగా ఉండాలి

**- ఐటీడీఏ పివో స్మరణ్ రాజ్**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** తుపానుకు సంబంధించి ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ సిబ్బంది తుఫాను తగ్గేవరకు అందుబాటులో ఉండాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ ఆదేశించారు. సోమవారం స్థానిక ఐటీడీఏ హెల్త్ మానిటరింగ్ సెల్ హాల్లో ఏర్పాటు చేసిన తుపాను కంట్రోల్ రూమ్ ను ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో కురిసే భారీ వర్షాలు తగ్గేవరకు కంట్రోల్ రూమ్లో ఉన్న సిబ్బంది ప్రజలకు, అధికారులకు అందుబాటులో ఉండి తుపాను, వర్షాల వచ్చే సమస్యలు తెలుసుకొని నివేదికలు సమర్పించా లన్నారు. ఏజెన్సీ ఏడు మండలాల నుండి ఏ సమయంలో నైనా తుఫాను బాధితులు కంట్రోల్ రూమ్కు తెలియపరిస్తే వెంటనే స్పందించి చర్యలు చేపట్టే విధంగా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తుఫాన్ కంట్రోల్ రూమ్ను ఎప్పటికప్పుడు మానటరింగ్ చేయాలని ఐటీడీఏ ఏపీఓ జనరల్ రమణను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. కంట్రోల్ రూమ్కి



సంబంధించి సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రాజెక్ట్ అధికారి వెంట డిప్యూటీ తహసిల్దార్ పియాజ్ భాష (జిలానీ), బి.మార్గదర్శి, పి.లక్ష్మిరెడ్డి, నాగేంద్ర, కంట్రోల్ రూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్మీ నాయుడు భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి

**- గౌరవ అధ్యక్షులు బసవవా**
**- ఆంధ్ర కాపు సద్భావన సంఘం డిమాండ్**
**- ఆ కుటుంబానికి అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు**
**: సంఘం ప్రధాన కార్యదర్శి చిట్నీడి**



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** తిరుమల శెట్టి లక్ష్మీ నాయుడు భార్యకు ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, ఆంధ్ర కాపు సద్భావన గౌరవ అధ్యక్షులు బసవా ప్రభాకర్రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాకినాడ ఎన్ఎఫ్సిఎల్ రోడ్డు ఆర్టీవో ఆఫీస్ శ్రీకృష్ణదేవరాయ జంక్షన్ వద్ద వున్న శుభం కాపు కళ్యాణ మండపంలో సంఘ ప్రధాన కార్యదర్శి చిట్నీడి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా చిట్నీడి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల కందుకూరు తాలూకా దార్లపాడు గ్రామ వాసి తిరుమలశెట్టి లక్ష్మినాయుడుపై జరిగిన దారుణ హత్యపై ప్రభుత్వం సత్వర విచారణ జరిపి, దోషులకు కఠినంగా శిక్షపడేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చి వారి మాటలు నిలబెట్టుకుని, తిరుమలశెట్టి లక్ష్మి నాయుడు కుటుంబానికి వారి కుటుంబ సభ్యులకు 2 ఎకరాలు పొలం, 5 లక్షల రూపాయలు తక్షణ సహాయం, మరియు ఇద్దరు పిల్లలకు 2 ఎకరాలు పొలం, 5 లక్షలు రూపాయలు పిల్లలకు డిపాజిట్ చేసిన తీరు పట్ల కూటమిపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు వారికి కూడా నగదు సహాయం చేసి వారికి అండగా నిలవడం ద్వారా కాపులకు కూటమి ప్రభుత్వం మాత్రమే అండగా నిలుస్తుందని రుజువైంది అని, భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా ప్రభుత్వం చూడాలని అన్నారు. ఈ సమావేశంలో సంఘ కార్యవర్గ సభ్యులు కోనా ఉమేష్, ఆర్.రాజా, కొప్పిశెట్టి శ్రీను, సకలా రామకృష్ణ, మీడియా ప్రతినిధి బిందాన సురేష్, కంచు మర్తి శ్రీనివాస్, గంగిరెడ్డి రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పోలీసు విధులపై అవగాహన



**రాజవొమ్మంగి,మేజర్న్యూస్:** పోలీస్ అమరవీరుల వారోత్స వాలలో భాగంగా జిల్లా ఎస్పీ అమిత్ బర్గర్, రంపచోడవరం డిఎస్పి జిఎస్ ప్రశాంత్ స్థానిక సీఐ గౌరీ శంకర్ ఆదేశాల మేరకు సోమవారం రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్లో జడ్పీ హైస్కూల్ విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై శివకుమార్ ఓపెన్ హౌస్ గురించి విద్యార్థులకు వివరించారు పోలీస్ స్టేషన్లో ఉన్న సిబ్బంది విధులు గురించి వివరించారు, ఫిర్యాదులు రిసెప్షన్ కౌంటర్ ద్వారా స్వీకరించి సదరు ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు పోలీస్ స్టేషన్లో ఆయుధాలు ఏ సందర్భాలలో ఉపయోగిస్తారని వివరించి సదరు ఆయుధాలను విద్యార్థులకు చూపించారు విహెచ్ఎఫ్ సెట్ ద్వారా ఏ విధంగా కమ్యూనికేట్ చేయాలో విద్యార్థులకు వివరించారు. అనంతరం అరెస్టు చేసిన నేరస్థులను ఉంచే లాకప్ సెల్లను చూపించారు.

## ఆత్రేయపురంలో షార్ట్ సర్క్యూట్తో టీవీ దగ్ధం

**- వృద్ధురాలికి తప్పిన ప్రాణాపాయం**



**ఆత్రేయపురం,మేజర్న్యూస్ :** విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో టీవీ దగ్దం కాగా వృద్ధురాలికి ప్రాణపాయ స్థితికి చేరిన సంఘటన మండల కేంద్రం ఆత్రేయపురంలో చోటు చేసుకుంది. స్థానిక పల్లపు వీధి సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి సమీపంలో దండు కాంతం అనే వృద్ధురాలు ఇంటిలో కరెంట్ సర్కట్ అయ్యి టీవీ విద్యుత్ బోర్డులు దగ్దం అయ్యాయి. ప్రమాదంలో భాగంగా దట్టమైన పొగలు వ్యాపించి ఇంటిలో ఉన్న కాంతం ప్రాణాపాయ స్థితికి చేరింది. చుట్టుపక్కల వారు వెళ్లి ఆమెను రక్షించి ప్రాణాపాయం నుండి కాపాడారు.

## ఆశ్రమ బాలిక, బాలుర పాఠశాలలో గంజాయి వల్ల కలిగే పర్యావసనాలపై అవగాహన



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని రాజవొమ్మంగి ఆశ్రమ బాలుర, బాలిక పాఠశాలలో గంజాయి వల్ల కలిగే పర్యవసనాలపై స్థానిక సీఐ గౌరీ శంకర్ ఆధ్వర్యంలో ఎస్సై శివకుమార్ వివరించారు.

గంజాయిను సేవించడం వల్ల ఆరోగ్యం క్షీణించడం మతిమరపులాంటి కొన్నిరకాల మానవ శరీరానికి చేటుచేసేవి కలుగుతాయని అలాగే అపరిచితులు మీకు తెలియకుండా ఎవరికైన ఏవిధమైన చిరునామాలేని పార్శిల్స్ ఇచ్చిన తీసుకోవద్దని అందులో మీకు తెలియ కుండా గంజాయి రవాణాజరుగుతుందని తెలియకుండా తరలించినా అది నేరమని గంజాయి వల్ల కలిగే అనర్ధాల పై అవగాహన కలుగ చేశారు. ముఖ్యంగా యువత గంజాయి కి దూరంగా ఉండాలని వ్యసనాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్సై సూచించారు. గంజాయి సేవించడం, తరలించడం వల్ల కలిగే అనర్ధాలను తమ గ్రామాల్లో ఇంటి చుట్టుపక్కల వారికి తల్లిదండ్రులకు వివరించాలని ఎస్ఐ శివకుమార్ కోరారు.